

ఎన్యూమరేటర్‌కు సర్వే వివరాలు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

సర్వే వివరాలిచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు

ఖైరతాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో భాగంగా బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కుటుంబ వివరాలను అందజేశారు. సర్కిల్ 18 ఉప కమిషనర్ ప్రశాంతి పర్యవేక్షణలో ఎన్యూమరేటర్ దేవి మంత్రి నుంచి వివరాలను సేకరించగా సూపర్‌వైజర్ శ్రీకాంత్, వార్డు ఇన్‌చార్జి సాయి శ్రీనివాస్ అక్కడే ఉన్నారు. కాగా, శుక్రవారం వరకు ఖైరతాబాద్ సర్కిల్‌లో 85.16 శాతం, జూబ్లీహిల్స్ సర్కిల్‌లో 81.19 శాతం సర్వే పూర్తయినట్లు తెలుస్తోంది. ఖైరతాబాద్‌లో 49,403 ఇళ్లను గుర్తించగా అందులో ఇప్పటి వరకు 42,072 ఇళ్లలో సర్వే పూర్తి చేశారు. జూబ్లీహిల్స్ సర్కిల్‌లో 57,487 ఇళ్లకు గాను 46,671 ఇళ్లలో సర్వే పూర్తి చేశారు.



బల్కంపేట నుంచి తెలంగాణ భవన్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

దీక్షా దివస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

అమీర్‌పేట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్‌ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్యే తలసాని ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, కొలన్ బాల్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సంతోష్ మణికుమార్, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దాసారం బస్తీలో ఉచిత వైద్య శిబిరం

అమీర్‌పేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ దాసారం బస్తీ కమ్యూనిటీహాల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కిమ్స్ ఫౌండేషన్ రిసెర్చ్ సెంటర్, జనహిత సేవా ట్రస్ట్, శివశక్తి ఫౌండేషన్, భారత్ వికాస్ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు వంద మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులను అందజేశారు. మహిళలకు హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి రక్తహీనత ఉన్న వారికి మందులిచ్చారు. ఈ సందర్భంగా బస్తీ కమిటీ సలహాదారులు యాదగిరి, మొగిలయ్య, అధ్యక్షుడు గిరిధర్, ప్రధాన కార్యదర్శి కుమార్ నిర్వాహకులను అభినందించారు.

ముగిసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు



దేవతామూర్తులకు చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని లక్ష్మీనరసింహస్వామి(స్వర్ణ) దేవాలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి, రాధాగోవింద, నితాయ్ గౌరాంగ విగ్రహాలకు 108 కలశాలతో మహాచూర్ణాభిషేకం నిర్వహించారు. అనంతరం చక్రస్నానం చేయించి పూర్ణాహుతితో వేడుకలు ముగించారు. ఇస్కాన్ బెంగళూరు ఛైర్మన్ మధు పండిత దాస, మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యచంద్రగౌర దాస తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఆవులతో గో మహాధామం నిర్మించాలి

ఖైరతాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఆధ్వర్యంలో లక్ష దేశీ ఆవులతో గో మహాధామం నిర్మించాలని యుగ తులసి ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ప్రత్యేక నివేదికలను తయారు చేసి టీటీడీ జేఈవో గౌతమి, అదనపు ఈవో వెంకయ్య చౌదరితో పాటు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు శివకుమార్ మాట్లాడుతూ.. లక్ష దేశీ ఆవులతో గో మహాధామం నిర్మించాలని, తిరుపతి చుట్టు పక్కల జిల్లాల్లో ఎంపిక చేసిన 700 గ్రామాల్లో నిపుణులతో గో పాలన చేయించాలని కోరారు. టీటీడీ సిబ్బంది పాలు సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నెయ్యి ఇతర ఉత్పత్తులను సొంతంగా తయారు చేసుకోవచ్చన్నారు.

బాలికతో అసభ్యకర ప్రవర్తన.. రౌడీషీటర్‌కు ఐదేళ్ల జైలు

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో అక్కాచెల్లెళ్లతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు వారిపై దాడి చేసిన రౌడీషీటర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.పది వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలిక తన సోదరి, తల్లితో కలిసి ఓ ఇంట్లో నివాసముంటుంది. 2019 మే 26 అక్కాచెల్లెళ్లు తన స్నేహితురాలు ఇంట్లో ఉండగా పక్కనే ఉండే రౌడీషీటర్ కొడాలి లక్ష్మణ్ అలియాస్ లచిల్ మద్యం మత్తులో వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక విషయాన్ని తల్లికి చెప్పేందుకు ఫోన్ చేస్తుండగా దాన్ని లాక్కొని పగులకొట్టాడు. అనంతరం బాలికను కడుపుపై కొట్టాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన బాలిక సోదరిపై సైతం చెయి చేసుకుని, వారి స్నేహితురాలిని బెదిరించడంతో పాటు దాడి చేసేందుకు యత్నించాడు. దీంతో బాలిక రహ్మత్‌నగర్‌లోని అప్పటి ఔట్‌పోస్టు వెళ్లి ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఎస్‌ఐ రామకృష్ణ లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకొని పోక్సో చట్టంతో పాటు వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధించింది.

ఫిట్స్‌తో పడిపోయిన వృద్ధురాలిని ఆస్పత్రికి తీసుకెళ్లిన డీఐ



మూర్ఛతో పడిపోయిన వృద్ధురాలు

బోరబండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): డీఐ భూపాల్‌గౌడ్ మానవత్వం చాటుకున్నారు. మోతీనగర్ చౌరస్తాలో గుర్తుతెలియని వృద్ధురాలు ఫిట్స్ వచ్చి పడిపోయింది. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న బోరబండ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్‌గౌడ్ ఆమె కింద పడిపోవడాన్ని గమనించి వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. డీఐ భూపాల్ గౌడ్ స్పందించిన తీరును స్థానికులు అభినందించారు.

బ్రోకర్లదే హవా

జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్ కార్యాలయంలో..

- డబ్బులిస్తే నాలుగు రోజుల్లో అనుమతులు
- నేరుగా దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి పెండింగ్



జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ కార్యాలయం

ఖైరతాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఇంటి పేరు మార్పిడి కోసం దరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లించాడు. నెలల తరబడి తిప్పించుకొని ఫైలు ముందుకు కదలకుండా నొక్కి పెట్టారు. విసిగిపోయిన అతడు ఆ పని చేయించుకోకుండానే వెళ్లిపోయాడు.

మరో యువకుడు ఇంటి నిర్మాణ అనుమతి కోసం అవసరమైన అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకొని చెప్పులరిగేలా తిరిగినా పని కాలేదు. ఓ బ్రోకర్‌ను ఆశ్రయిస్తే నాలుగు రోజుల్లో అనుమతులు మంజూరు చేశారు.

జీహెచ్ఎంసీ ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లలో అధికారులు, సిబ్బంది పనితీరుతో వివిధ పనుల కోసం వచ్చే వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బ్రోకర్లను ఆశ్రయిస్తే వెంటనే పనులు పూర్తవుతుండడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్యాగ్‌తో వస్తాడు.. పని కానిచ్చేస్తాడు

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లలో ట్యాక్స్ సెక్షన్‌తో పాటు పలు విభాగాల కార్యాలయాల్లో ఓ అపరిచితుడు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల తర్వాత నేరుగా లోపలికి వెళ్తాడు. పని పూర్తి చేయించుకొని బ్యాగులో నుంచి కవర్ తీసి సంబంధిత సిబ్బందికి ఇస్తాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిలా కనిపించే సదరు అపరిచితుడి అసిస్టెంట్ కూడా నేరుగా కార్యాలయంలోకి వస్తుంటాడు. అతడు డబ్బులు ఇస్తుండడంతో సిబ్బంది సర్.. అని సంబోధిస్తూ రాచమర్యాదలు చేస్తుండడం విశేషం. జంట సర్కిళ్ల ట్యాక్స్ సెక్షన్లకు వేర్వేరుగా ఆఫీసులున్నా, టీఐలు, బీసీలు కస్టమర్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) అడ్డాగా మార్చుకొని వ్యవహారాలు నడిపిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎలక్షన్ల విషయమై ఎలక్షన్ కమిషన్ నుంచి ఓ వ్యవహారంపై విచారించి నివేదిక పంపాలని ఉత్తర్వులు వచ్చినా, దాన్ని నొక్కిపెట్టారని జోనల్ పేషీపై ఆరోపణలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో మీడియేటర్లదే హవా. ప్రజలు వివిధ పనుల నిమిత్తం దరఖాస్తు చేసుకుంటే ఫైళ్లు నెలల తరబడి అలాగే ఉంటాయి. బ్రోకర్లను ఆశ్రయిస్తే మాత్రం వెంటనే పనులు పూర్తవుతున్నాయి. చైన్‌మెన్లు ఎంత చెప్తే అంత అన్నట్లుగా టౌన్ ప్లానింగ్‌లో ఏసీపీలు సైతం వ్యవహరిస్తుండడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. చైన్‌మెన్లు ఒక సర్కిల్ నుంచి మరో సర్కిల్‌కు బదిలీ అయినా.. పాత పరిచయాలతో ఒకరికొకరు సహకరించుకుంటూ పని కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మెడికల్, ఇంజనీరింగ్ అధికారుల ఇష్టారాజ్యం..

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లలోని మెడికల్ విభాగాల్లో పెద్దఎత్తున వసూళ్లు జరుగుతున్నాయి. గతంలో పని చేసిన అనుభవంతో పక్క సర్కిల్ విషయాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఓ అధికారిపై అదే శాఖకు చెందిన కొందరు మండిపడుతున్నారు. మెడికల్ విభాగాల్లో రసీదు ఇచ్చేదానికంటే వసూలు చేసేది కొన్ని రెట్లు అధికంగా ఉంటోంది. సర్కిల్-17లో ఇంజనీరింగ్ అధికారులు డిప్యూటీ కమిషనర్‌ను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. డీఈ, ఏఈ స్థాయి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఏళ్ల తరబడి ఇక్కడే పనిచేస్తున్నారు. వారు అనుకున్న పనులను పూర్తి చేసుకుంటూ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బిల్లులు ఇప్పిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సదరు అధికారులను ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు పలుమార్లు బహిరంగంగానే హెచ్చరించినా పనితీరులో మార్పు రాలేదు. అయితే, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే సర్కిళ్లలో అధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. బ్రోకర్ల వ్యవహారంపై సైతం విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆటో ప్రయాణికుల రక్షణ బాధ్యత డ్రైవర్లదే

- ఏసీపీ కట్టా హరిప్రసాద్



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆటో ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని పశ్చిమ మండలం ఏసీపీ కట్టా హరిప్రసాద్ అన్నారు. సేఫ్ ఆటో ప్రాజెక్ట్‌లో భాగంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుల వద్ద శుక్రవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో ఆటోలను నడి రోడ్డు మీద నిలపడం, బస్టాప్‌ల వద్ద ప్రయాణికుల వద్దకు వెళ్లడం వంటివి చేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఆటోలో అనుమతికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆటో డ్రైవర్ల ప్రవర్తన మారకపోతే వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంజారాహిల్స్ ట్రాఫిక్ సీఐ సాయిప్రకాశ్, ఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇథనాల్ పరిశ్రమకు గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతిపత్రాలను చూపిస్తున్న కాంగ్రెస్ నేతలు విశాల్ సుధాం, ఎండీ, అతీక్, రాహుల్ తదితరులు

ఇథనాల్ పరిశ్రమలో 'తలసాని'కి భాగస్వామ్యం

- కాంగ్రెస్ నాయకుల ఆరోపణ

బేగంపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వివాదాస్పద ఇథనాల్ పరిశ్రమలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు భాగస్వామ్యం ఉందని సనత్‌నగర్ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. బేగంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేత విశాల్ సూదం నేతృత్వంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలు డివిజన్లకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాల్ సూదాం మాట్లాడుతూ.. ఇథనాల్ పరిశ్రమలో తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుమారుడు సాయికిరణ్‌యాదవ్, ఇతర కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టేందుకు బీజేపీ నేతలు, తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గతంలో ఇథనాల్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కావడంలో కేటీఆర్ కీలక పాత్ర వహించారన్నారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ అధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రతాప్‌నాయక్, ఖమర్ అహ్మద్, మునీర్‌ఖాన్, హనిఫ్‌ఖాన్, మనోజ్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి



ఎస్ఆర్‌నగర్ ఎస్ఆర్టీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాంతాలను గుర్తిస్తున్న ఏసీపీ వెంకటరమణ

- ఏసీపీ వెంకటరమణ

అమీర్‌పేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు బస్తీలు, కాలనీల్లో తప్పనిసరిగా సంక్షేమ సంఘాల నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ సూచించారు. స్థానిక నివాసితుల సంక్షేమ సంఘం సమకూర్చిన నిధులతో సుమారు 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులతో ఆయన లైబ్రరీ పార్క్ ఏరియా, వాటర్ వర్క్స్ కార్యాలయం, ఎస్ఆర్టీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుతో నగరంలో నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. లండన్ నగరం తర్వాత అత్యధిక సీసీ కెమెరాలు హైదరాబాద్‌లోనే ఉన్నాయన్నారు. ఎస్ఆర్‌నగర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు నివాసితుల సంక్షేమ సంఘం నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ వివేక్ నాథ్, కోశాధికారి డేవిడ్ సూరజ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన హక్కు హైదరాబాద్ ఇనిషియేటివ్ పోస్టర్, వెబ్ సైట్, టోల్ ఫ్రీ నంబర్‌లను ఆవిష్కరిస్తున్న సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, నటుడు శివబాలాజీ తదితరులు

నాయకులు కార్పొరేట్ సంస్థల నుంచి వస్తున్నారు

- సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

పంజాగుట్ట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గతంలో నాయకులు ప్రజల నుంచి వచ్చే వారని, ఇప్పుడు కార్పొరేట్ సంస్థల నుంచి వస్తున్నారని సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. హక్కు ఇనిషియేటివ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మన హక్కు హైదరాబాద్ ఇనిషియేటివ్ పోస్టర్, వెబ్ సైట్, మిస్డ్ కాల్ నంబర్‌ను సినీ నటుడు శివబాలాజీ, సామాజిక కార్యకర్త వర్గీస్ తేకనాథ్, సైకాలజిస్ట్ రమ్యశ్రీ, జర్నలిస్ట్ గోపరాజు.బి లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల నుంచి వస్తున్న నాయకులకు ప్రజల కష్టాలు తెలియవని, వారికి స్వలాభం ఒక్కటే తెలుసన్నారు. గతంలో హైదరాబాద్ చాలా బాగుండేదని.. అయితే ప్రస్తుతం ట్రాఫిక్‌కు తగ్గట్టుగా సౌకర్యాలు పెరగడం లేదన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే 92400 23000 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే తామే ఫోన్ చేసి వివరాలు కనుక్కుంటామని, మనహక్కు డాట్ కామ్‌లో సైతం సమాచారం ఇవ్వొచ్చన్నారు.



అంబేడ్కర్ వర్సిటీ పరిపాలన భవనం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వర్సిటీ జేఏసీ నేతలు, ఉద్యోగులు

అంబేడ్కర్ వర్సిటీలో 71వ రోజుకు చేరిన నిరసనలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): డా బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయ స్థలాన్ని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జే.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. 71 రోజు జేఏసీ సభ్యులు, ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో పరిపాలన భవనం ముందు బైఠాయించి నిరసన కొనసాగించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఛైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్డే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, జేఏసీ నేతలు డా.రబీంద్రనాథ్ సోలమన్, డా.యకేష్ దైద, డా.ఉదయని, డి.వసంత్‌రావు, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, డా.రజిత, పాండు, రాములు, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అసోషియేషన్, టైం స్కేల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

8 కిలోల గంజాయి స్వాధీనం



అరెస్ట్ చేసిన నిందితులు (కూర్చున్నవారు), స్వాధీనం చేసుకున్న గంజాయి


పేట్ బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 8 కిలోల 749 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని మచిలీపట్నం పెద్ద పూలింగపాడుకు చెందిన బలగం నాగరాజు (33), అదేప్రాంతం జలాల్‌పేటకు చెందిన బలగం అన్వేష్ (32) మచిలీపట్నం నుంచి గంజాయిని అక్రమంగా హైదరాబాద్‌కు తరలించారు. కూకట్‌పల్లికి చెందిన రఫీకి సరఫరా చేసేందుకు సుచిత్ర చౌరస్తాలో వేచి ఉన్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కాగా, గంజాయి కొనేందుకు వచ్చిన రఫీ పరారీలో ఉన్నాడు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.మాధవయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వరావు, సత్తార్, కానిస్టేబుల్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌పై లైంగిక దాడికి యత్నం

- నిందితుడికి మూడేళ్ల జైలు

హైదరాబాద్ సిటీ: మైనర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక దాడికి యత్నించిన నిందితుడికి న్యాయస్థానం మూడేళ్ల జైలు శిక్ష విధించింది. ఎల్బీనగర్ ఎన్‌టీఆర్‌నగర్‌కు చెందిన బుష్పాక ఆంజనేయులు(27) అదే ప్రాంతానికి చెందిన మైనర్‌పై కన్నేశాడు. బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక దాడికి యత్నించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి నిందితుడు ఆంజనేయులుకు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6 వేల జరిమానా.. బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు.

గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

కవాడిగూడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): దోమలగూడ పీఎస్ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దోమలగూడ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ నిరంజన్ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



అర్డీఓ, ఎమ్మార్వోలతో సమావేశమైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్

ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత రెవెన్యూదే

● కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్

సికింద్రాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ ఆర్డీఓ, సికింద్రాబాద్, మారేడుపల్లి, తిరుమలగిరి తహసీల్దార్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీగణేశ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను రక్షించాలని, వివిధ కోర్టుల్లో ఉన్న కేసులపై సమీక్షలు నిర్వహించి, తీర్పులు సానుకూలంగా వచ్చేలా చూడాలని చెప్పారు. మహిళల కోసం మహిళా భవన్‌కు, నాయీబ్రాహ్మణులు, ఇతర కుల సంఘాలకు భూములు కేటాయించాలని కోరారు. అరవ మాలలకు, మేదరులకు కుల ధ్రువీకరణ పత్రాలను తహసీల్దార్ కార్యాలయంలోనే మంజూరు చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో రెండు రోజుల పాటు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలని శ్రీగణేశ్ కోరగా అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న జె.నర్సింగరావు, రవీందర్ తదితరులు

కంటోన్మెంట్‌లో టీడీపీకి ప్రజల ఆదరణ

మారేడుపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్‌లో తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందని అడ్‌హక్ కమిటీ మెంబర్ జె.నర్సింగరావు అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు ఐదో వార్డు పరిధిలోని కాకాగూడలో పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా 60 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో అనురాధ, అశోక్ యాదవ్ పాల్గొన్నారు.



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

● ఆలయాలు, ప్రార్థనా మందిరాల నిర్వాహకులకు ఏసీపీ సూచన

బౌద్ధనగర్, నవంబరు29(ఆంధ్రజ్యోతి): ఆలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన మైత్రీ పీస్ కమిటీ సభ్యులు, మతపెద్దలతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆలయాలు, మసీదులు, చిల్లాలు, దర్గాలు, చర్చీలు తదితర ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు. ఇటీవల కొన్ని ఆలయాల వద్ద అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నాయని, మత ఘర్షణలు జరగకుండా మతపెద్దలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మతవిభేదాలు సృష్టించేందుకు యత్నించేవారిపై చటసమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి తదితరుల్లుపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సైదులు, అడ్మిన్ ఎస్సై సుధాకర్, ఎస్సైలు మల్లికార్జున్, సునీత తదితరులు పాల్గొన్నారు.



ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు

ఆర్‌ఎస్‌పీకి క్షమాపణ చెప్పాలి

● మానవతారాయ్‌ను డిమాండ్ చేసిన ఓయూ జేఏసీ

తార్నాక, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ (ఆర్‌ఎస్‌పీ)పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానవతారాయ్ వెంటనే ఉపసంహరించుకోవాలని ఓయూ విద్యార్థి జేఏసీ నేత అలెగ్జాండ్ డిమాండ్ చేశారు. మానవతరాయ్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఓయూ జేఏసీ విద్యార్థులు శుక్రవారం ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలను ఏర్పాటు చేయించి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడిన ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను విమర్శించే నైతిక అర్హత మానవతారాయ్‌కు లేదన్నారు. ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 40 మంది విద్యార్థులు కలుషిత ఆహారంతో మృతి చెందారని ఆరోపించారు. మానవతారాయ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ర్యాలీగా వెళుతున్న విద్యార్థులు

ఓయూలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

● జార్జిరెడ్డి పీడీఎస్‌యూ విద్యార్థుల డిమాండ్

తార్నాక, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఓయూలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని జార్జిరెడ్డి పీడీఎస్‌యూ విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ర్యాలీ చేపట్టి విద్యార్థులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులకు మెస్ డిపాజిట్ పద్ధతిని రద్దు చేసి ఉచిత మెస్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు, స్కాలర్‌లకు ఫెలోషిప్ పథకాన్ని ప్రారంభించాలన్నారు. ఓయూలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీచేసి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యార్థి నాయకులు ఎస్. సుమంత్, స్వాతి, వెంకటేశ్,ఎస్, అంజి, సంతోష్, క్రాంతి, తిరుపతి, పవన్ పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్ష వల్లే రాష్ట్రం సాకారం

● దీక్షా దివస్ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతల వెల్లడి
● తెలంగాణ తల్లికి పలువురి పూజలు
● మహిళలు, వృద్ధులకు చీరలు, దుప్పట్ల పంపిణీ

సికింద్రాబాద్, నవంబరు 29(ఆంధ్ర జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నిరాహార దీక్ష నిర్వహించిన రోజును పురస్కరించుకుని శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్ ఆధ్వర్యంలో మడ్‌ఫోర్టు అంబేడ్కర్‌నగర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాలకు తెగించి కేసీఆర్ నిరాహార దీక్ష చేయడం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కేసీఆర్ దీక్ష చిరస్థాయిగా నిలిపోతుందని, అసాధ్యమనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ దీక్ష సుసాధ్యం చేసిందని అన్నారు. మోని తదితర నాయకులు పాల్గొన్నారు.

గజ్జల నాగేష్ ఆధ్వర్యంలో..

రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం డైమండ్ పాయింట్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంటోన్మెంట్‌లోని ప్రధాన రహదారుల మీదుగా ఈ ర్యాలీ సాగింది. ఢిల్లీ పెద్దలతో పోరాటం చేసి, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కేసీఆర్ దీక్ష చేపట్టడం వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గజ్జల నాగేష్ అన్నారు. రావుల సతీష్, జంగిలి రాజు, యాసిన్, నిత్య, శివ ,యాదగిరి, శ్రీనివాస్, మోసిన్ పాల్గొన్నారు.

అనితా ప్రభాకర్ ఆధ్వర్యంలో....

కంటోన్మెంట్ 3వ వార్డు మాజీ సభ్యురాలు బి.అనితాప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం దీక్ష దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్నానగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆమె పూజలు జరిపారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి చలో దీక్ష దివస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. బి.సాయికిరణ్, ప్రకాష్, సురేష్, శ్రీను, దర్శన్, సంపత్, చిన్నా, మహేష్, సత్య, ధనుంజయ్, అనిల్, సన్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలగూడ నుంచి...

చిలకలగూడ, ఆంధ్రజ్యోతి: బీఆర్‌ఎస్ దీక్షా దివస్ కార్యక్రమం నేపథ్యంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు శుక్రవా రం చిలకలగూడ మున్సిపల్ మైదానం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్లు సునీత, ప్రసన్న,హేమ ఇతర నాయకులతో కలిసి ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. మెట్టుగూడ, అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, తార్నాక, బౌద్ధనగర్ డివిజన్ల నుంచి వందలాది మంది కార్యకర్తలు తరలి రాగా గులాబీ జెండాల రెపరెపలు, తెలంగాణ నినాదాలతో వాహనాల్లో ర్యాలీగా తెలంగాణ భవన్‌కు వెళ్లారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి పూజలు చేసిన అనితాప్రభాకర్



వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న క్రిశాంక్



బైక్ ర్యాలీ నిర్వహించిన గజ్జల నాగేష్



బీఆర్‌ఎస్ భవన్‌లో తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ అలకుంట హరి ఆధ్వర్యంలో బైక్‌లపై ర్యాలీగా తరలి వెళ్తున్న నాయకులు. (తార్నాక, ఆంధ్రజ్యోతి)

కంటోన్మెంట్ అభివృద్ధికి విలీనమే శరణ్యం

● బోర్డు సివిల్ ఏరియాలను జీహెచ్‌ఎంసీలో కలిపే చర్యలు వేగవంతం చేయండి
● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎమ్మెల్యే శ్రీగణేశ్ విజ్ఞప్తి

సికింద్రాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్ శుక్రవారం సమావేశమయ్యారు. కంటోన్మెంట్ వికాస్ మంచ్ కార్యదర్శి సంకి రవీందర్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ఏరియాలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనలపై ఆమెతో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల మాదిరిగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విలీనమే శరణ్యమని, అందుకే ఈ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా విలీనంపై తాము సానుకూలంగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు చెప్పామని, విలీనం తొందరగానే జరుగుతుందని శాంతికుమార్ వెల్లడించినట్టు సంకి రవీందర్ మీడియాకు తెలిపారు. వచ్చే నెల 4వ తేదీన రక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ అంశాన్ని మరోమారు గుర్తు చేస్తామని ప్రధాన కార్యదర్శి చెప్పారని అన్నారు. సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పడంతో జీహెచ్‌ఎంసీలో కంటోన్మెంట్ విలీనం అతి త్వరలోనే జరుగుతుందన్న నమ్మకం కలిగిందని సంకి రవీందర్ పేర్కొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో సమావేశమైన శ్రీగణేశ్



ఉద్యోగ విరమణ పొందిన మధుసూదన్‌కు పెన్షన్ పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ వివేకానంద

రైల్వేలో 46మంది ఉద్యోగ విరమణ

చిలకలగూడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 46 మంది శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. హెడ్‌క్వార్టర్స్, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతో పాటు లాలాగూడ వర్క్‌షాపులో వీరు విధులు నిర్వహించారు. రిటైర్ అవుతున్న వారికి అధికారులు, తోటి ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలతో సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు కోలాహలంగా మారాయి. అధికారులు ఉద్యోగ విరమణ చేసిన వారికి రావాల్సిన గ్రాట్యుటీ, లీవ్ సాలరీ, పీఎఫ్ తదితర బకాయిలను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తూ వారికి వచ్చే పెన్షన్ పత్రాలను అందజేశారు.

ఘనంగా కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

మారేడుపల్లి, నవంబరు 29, (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. ముందుగా దాత సందీప్ దంపతుల సహకారంతో విగ్రహాన్ని మారేడుపల్లి పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కాలభైరవ విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేశ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఊరేగింపులో పాల్గొన డంతో పాటు కాలభైరవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర్ శర్మ, ఆనంద్ , శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

రెజిమెంటల్‌బజార్,నవంబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో సెయింట్ మేరీస్ మేనేజ్‌మెంట్ కాలేజీలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్‌రాజు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్, ర్యాష్ డ్రైవింగ్‌ల వల్ల కలిగే ప్రమాదాలపైన అవగాహన కల్పించారు. వాహనాదారుల అజాగ్రత్త వల్ల గతంలో జరిగిన ప్రమాదాల సీసీ ఫుటేజీలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రాములు, ఫాదర్ వినయ్‌కుమార్, ప్రొఫెసర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఏసీపీ శంకర్‌రాజు,ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రాములు

బాలికతో అసభ్యకర ప్రవర్తన..

రౌడీషీటర్‌కు ఐదేళ్ల జైలు

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో అక్కాచెల్లెళ్లతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు వారిపై దాడి చేసిన రౌడీషీటర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.పది వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలిక తన సోదరి, తల్లితో కలిసి ఓ ఇంట్లో నివాసముంటుంది. 2019 మే 26 అక్కాచెల్లెళ్ల తన స్నేహితురాలు ఇంట్లో ఉండగా పక్కనే ఉండే రౌడీషీటర్ కొడాలి లక్ష్మణ్ అలియాస్ లచిల్ మద్యం మత్తులో వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక విషయాన్ని తల్లికి చెప్పేందుకు ఫోన్ చేస్తుండగా దాన్ని లాక్కొని పగులకొట్టాడు. అనంతరం బాలికను కడుపుపై కొట్టాడు. అడ్డుకోబోయిన బాలిక సోదరిపై సైతం చెయ్యి చేసుకున్నాడు. వారి స్నేహితురాలిని బెదిరించి దాడికి యత్నించాడు. దీంతో బాలిక రహ్మత్‌నగర్‌లోని అప్పటి ఔట్‌పోస్టు వెళ్లి ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఎస్‌ఐ రామకృష్ణ లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకొని పోక్సో చట్టంతో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధించింది.

8 కిలోల గంజాయి స్వాధీనం

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంజాయి సరఫరాచేస్తున్న ఇద్దరిని మేడ్చల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 8 కిలోల 749 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షెక్ ఫయాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం పెద్దపూలింగపాడుకు చెందిన బలగం నాగరాజు(33), అదే ప్రాంతం జలాల్‌పేటకు చెందిన బలగం అన్వేష్(32) మచిలీపట్నం నుంచి గంజాయిని అక్రమంగా హైదరాబాద్‌కు తరలించారు. కూకట్‌పల్లికి చెందిన రఫీకి సరఫరా చేసేందుకు సుచిత్ర చౌరస్తాలో వేచి ఉన్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించారు. రఫీ పరారీలో ఉన్నాడు.



అంబేడ్కర్ వర్సిటీ పరిపాలన భవనం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వర్సిటీ జేఏసీ నేతలు, ఉద్యోగులు

అంబేడ్కర్ వర్సిటీలో 71వ రోజుకు చేరిన నిరసనలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): డా బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయ స్థలాన్ని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జే.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. 71 రోజు జేఏసీ సభ్యులు, ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో పరిపాలన భవనం ముందు బైఠాయించి నిరసన కొనసాగించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఛైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్డే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, జేఏసీ నేతలు డా.రబీంద్రనాథ్ సోలమన్, డా.యకేష్ దైద, డా.ఉదయని, డి.వసంత్‌రావు, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, డా.రజిత, పాండు, రాములు, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అసోషియేషన్, టైం స్కేల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారెవరినీ ప్రభుత్వం వదిలిపెట్టదు

● కాంగ్రెస్ నేత డాక్టర్ శివకుమార్ లాల్

రాంగోపాల్‌పేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తప్పు చేసిన వారిని ఎవరినీ కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టదని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ శివకుమార్ లాల్ అన్నారు. సికింద్రాబాద్‌లో శుక్రవారం ఆయన సనత్‌నగర్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో నెలకొల్పానుకున్న ఇథనాల్ పరిశ్రమను ప్రభుత్వం రద్దు చేసిందని, దానికి కారణంగా అక్కడి రైతులు తమ పొలాలు నాశనమవుతాయని, కాలుష్యం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేయడమేనని అన్నారు ఆ ఫ్యాక్టరీలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు, అతని బంధువులు డైరెక్టర్లుగా ఉన్నట్లు తెలిసిందన్నారు. అయితే, లగచర్లలో భూసేకరణ చేస్తారు, నిర్మల్‌లో నిలిపి వేస్తారు ఎందుకని తలసాని, కేటీఆర్‌లు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, లగచర్ల విషయం వేరు, నిర్మల్ విషయం వేరని వారు గుర్తించాలన్నారు. దిలావర్‌పూర్ రైతులు ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకించడం వల్లే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. త్రికాల మనోజ్ కుమార్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నిన్న విలేకరులతో మాట్లాడుతూ, ఇథనాల్ పరిశ్రకు తనకు, తన కుమారుడికి సంబంధం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరిపిస్తే అక్కడ బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్, కేటీఆర్, మోదీల అండదండలతో రైతులను భయభ్రాంతులకు గురి చేసి పొలాలను తీసుకున్నట్టు తేలిందన్నారు. ప్రభుత్వం వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, తలసాని అవకతవకలు, అన్యాయాలు బయటపడినప్పుడల్లా భయంతో తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మీడియాకు లీకులు ఇస్తున్నారన్నారు. ఒకవేళ ఆయన కాంగ్రెస్‌లోకి రావాలనుకుంటే క్లీన్ చిట్‌తో రావాలని అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నస్రీన్ బేగం, హేమంత్ సింగ్ ఠాకూర్, మల్లం రమేష్, రాజశేఖర్, రమేష్ బాబు, దీపిక తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ఎస్‌ఆర్‌నగర్ ఎస్‌ఆర్టీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తిస్తున్న ఏసీపీ వెంకటరమణ

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

● ఏసీపీ వెంకటరమణ

అమీర్‌పేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు బస్తీలు, కాలనీల్లో తప్పనిసరిగా సంక్షేమ సంఘాల నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ సూచించారు. స్థానిక నివాసితుల సంక్షేమ సంఘం సమకూర్చిన నిధులతో సుమారు 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులతో ఆయన లైబ్రరీ పార్క్ ఏరియా, వాటర్ వర్క్స్ కార్యాలయం, ఎస్‌ఆర్టీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుతో నగరంలో నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. లండన్ నగరం తర్వాత అత్యధిక సీసీ కెమెరాలు హైదరాబాద్‌లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ వివేక్ నాథ్, కోశాధికారి డేవిడ్ సూరజ్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.